విశాలాంధ్ర అనకాపల్లి



విశాలాంధ్ర విజయనగరం
బుధవారం 10, సెప్టెంబర్ 2025

ఆటో డ్రైవర్లకు జీవనోపాధి కల్పించాలి : ఏఐటీయూసీ

విశాలాంధ్ర-అనకాపల్లి:రాష్ట్ర ప్రభుత్వం ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయా ణ సౌకర్యం కల్పించడంతో ఉపాధి కోల్పోయిన ఆటో డ్రైవర్లకు రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థలో ఉద్యోగాలు ఇచ్చి డ్రైవర్ల కుటుం బాలను ఆదుకోవాలని ఏపీ ఆటో డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ) రాష్ట్ర ఉపాధ్యక్షులు పడా ల గోవిందా డిమాండ్ చేశారు.మంగళవారం సంఘం ఆధ్వర్యంలో ఆటో కార్మికులు ఆటోలు నిలుపుదల చేసి స్థానిక ఎన్టీఆర్ స్టేడియం నుంచి భారీ ర్యాలీగా 4రోడ్లు మీదగా కలెక్టర్ కార్యాలయంలో వద్ద చేరి అక్కడ నిరసన తెలిపి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. కేంద్ర ప్రభుత్వం ప్రైవేట్ సంస్థలకు ఇచ్చిన ఓలా, ఉబర్, రాపిడో వాహనా లకు ఇచ్చిన అనుమతులను రద్దు చేసి ప్రభుత్వం యాప్తో నడిపించాలని రాష్ట్రవ్యాప్తంగా అన్ని రైల్వేస్టేషన్లు, బస్ స్టాండ్లో ఓలా, ఉబర్, రాపిడో, టు వీలర్ మోటార్ సైకిల్ నిషేధించి ఆటో డ్రైవర్లకు జీవించే హక్కు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.. సంఘం గౌ రవ అధ్యక్షులు కోన లక్ష్మణ మాట్లాడుతూ. డ్రైవర్ల హక్కుల సాధనకు పోరాటాలు చేయాలని అని అన్నారు. ప్రభుత్వాలు కళ్ళు తెరిపించండి, కేంద్ర రాష్ట్ర ప్రభు త్వాలు భారీగా పెంచిన నిత్యావ సర వస్తువులు బియ్యం, పప్పులు, కాయకూరలు, వంట నూనె, వంట గ్యాస్, విద్యుత్తు చార్జీలు భారీగా పెంచి డ్రైవర్లకు ఒక పూట కడుపునిండా తిండి లేకుండా చేస్తూ, మరొకవైపు రాజకీయ నాయకులు ఎమ్మె ల్యేలు, ఎంపీలు మంత్రులకు లక్షల్లో జీతాలు, వేలల్లో పెన్షన్లు ఇస్తున్న ప్రభుత్వాన్ని నిలదీయండని కోరారు. పేద వారైనా డ్రైవర్ల కుటుంబాలపై ఆర్థిక భారాలు వేస్తూ ఉన్న ప్రభుత్వ విధానాలను వ్యతిరే కించండి ఆటో డ్రైవర్లకు జీవనోపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. చంద్రబాబు నాయుడు డ్రైవర్లకు ఇచ్చిన హామీ ప్రకారం రూ.15 వేలు ఆర్థిక సహాయం వెంటనే ఇవ్వాలని కోరారు. ఏపీ ఆటో డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శి లు పెద్దిరెడ్ల నాగేశ్వర రావు, కోరిబిల్లి జగదీష్ మాట్లాడుతూ. డ్రైవర్ల కుటుంబ రక్షణకు పీఎఫ్, ఈఎస్ఐ, పెన్షన్ తో కూడిన సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి అమలు చేయాలని కోరారు. ఆటోలు, వ్యాన్లు, జీపులు, కార్లు, ఫిట్నెస్, డ్రైవింగ్ లైసెన్స్ ఎల్ఎల్ఆర్ చేయుటకు ప్రభుత్వం ప్రైవేటు ఏజెన్సీలకు ఇచ్చిన అనుమతులను రద్దుచేసి ప్రభుత్వ ఆధ్వర్యంలో ఎఫ్సీ, ఎల్ఎల్ఆర్ డ్రైవింగ్ లైసెన్సు చేయాలని, పెనాల్టీలు పెంచే 894 గెజిట్ నోటిఫికేషన్, జీవో నెంబర్ 21, 31 రద్దు చేయాలని కోరారు. చదువుకున్న అర్హులైన ఆటో డ్రైవర్లకు ఆర్టీసీలో కండక్టర్లు, డ్రైవర్లు, మెకానిక్ ఉద్యోగాలు ఇవ్వాలని కోరారు. కార్యక్రమం లో సంఘం ఉపాధ్యక్షులు మార్కండేయులు, సహాయ కార్యదర్శి సూరిశెట్టి బాపు నాయుడు, నాయకులు కుర్రం నాగరాజు, అంజి, కోరిబిల్లి రామ అప్పారావు, వెంకటేష్, తో పాటు జిల్లా వ్యాప్తంగా ఉన్న ఆటో డ్రైవర్స్ పాల్గొన్నారు.

పేదల ఆకాంక్షలకు చిరునామా సీఎం సహాయనిధి

అనకాపల్లి ఎం.పీ డాక్టర్ సి.ఎం రమేష్

విశాలాంధ్ర -యలమంచిలి: అనకాపల్లి పట్టణంలోని ఎం.పీ క్యాంపు కార్యాలయంలో రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్మన్ అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు డాక్టర్ సి.ఎం. రమేష్ రూ.16 లక్షల 35 వేల విలువ గల సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారుల కుటుంబ సభ్యులకు స్వయంగా వంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) పథకం పేదల జీవనానికి భరోసా కల్పిస్తున్నదని, అత్యవసర వైద్య ఖర్చుల భారం నుంచి ఉపశమనం ఇస్తోందని పేర్కొన్నారు.ఈ ప్రభుత్వ లక్ష్యం సామాన్యుడి ముఖంలో చిరునవ్వు పూయించడం అని స్పష్టం చేశారు. ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ నిజమైన జీవనాధారంగా మారుతోందని అన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, మండల స్థాయి ప్రజా ప్రతినిధులు, లబ్ధిదారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

ఆటో కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలి

విశాలాంధ్ర-కె.కోటపాడు : రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించడంతో ఆటో కార్మి కులు రోడ్డున పడ్డామంటూ మంగళ వారం కోటపాడు మూడు కూడళ్ళ జంక్షన్ లో నిరసన కార్యక్రమం నిర్వ హించారు. కూటమి ప్రభుత్వం అధికారులకు వచ్చిన వెంటనే ఆటో డ్రైవర్లు రోడ్డున పడ్డామని ఆవేదన వ్యక్తం చేశారు . మండల కేంద్రం కె. కోటపాడు మూడు రోడ్ల కూడలిలో సుమారు 200 మంది ఆటో డ్రైవర్లు మూడు వైపులా రోడ్డుకు ఆటోలు నిలుపుదల చేసి ట్రాఫిక్ ను దిగ్బంధం చేశారు. ఈ సందర్భంగా ఆటో యూనియన్ నాయకులు అముజురి దేవుడి బాబు, వంటాకు రామకృష్ణ, మొల్లి అప్పలనాయుడు మాట్లాడుతూ ఆటో ద్వారా జీవనం సాగిస్తూ కుటుంబాన్ని నెట్టుకొస్తున్న ఎంతోమంది ఆటో డ్రైవర్లు ఉచిత బస్సు కారణంగా రోడ్డున పడ్డామన్నారు. ఫైనాన్స్ ద్వారా ఆటో తీసుకుని జీవనోపాధిని పొందుతున్న తాము కుటుంబం అర్ధాకులతో అలమటిస్తున్నామని కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో ఇబ్బంది పడుతున్న ఆటో డ్రైవర్ల కుటుంబాలను ఆదుకోకపోయినట్లయితే మాకు ఆత్మహత్యలే శరణ్యమని విలేకరుల వద్ద వాపోయారు. ఈ ధర్నా కార్యక్రమం సందర్భంగా అరగంట పాటు దిగ్బంధం కావటంతో పోలీసులు రంగ ప్రవేశం ఆటో డ్రైవర్లను ధర్నా విరమింప చేసి ట్రాఫిక్ ను క్రమబద్ధీకరణ చేశారు.

కొరత లేని యూరియాపై వైసిపి దుష్ప్రచారం

టిడిపి నాయకులు ఆరోపణ

విశాలాంధ్ర -పాయకరావుపేట: రాష్ట్రంలో కొరత లేని యూరియా పై వైసిపి నాయకులు దుష్ప్రచారం చేస్తున్నారని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు చింతలపు ప్రదీప్, పట్టణ అధ్యక్షులు యాళ్ల వరహాల బాబు, పార్టీ మాజీ మండల అధ్యక్షులు పెదిరెడ్డి చిట్టిబాబు, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ కంకిపాటి వెంకటేశ్వరరావు, పాయకరావుపేట పిఏసిఎస్ చైర్మన్ దేవవరపు రాజుబాబు తదితరులు విమర్శించారు. స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నాయకులు మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వ హయాంలో రైతు భరోసా కేంద్రాలు నిర్మించింది కేవలం కాంట్రాక్టర్ల కోసమేనని ఆరోపించారు. రైతు భరోసా కేంద్రాలు రైతులకు ఉపయోగం లేదన్నారు. రైతులను రెచ్చగొట్టే ధోరణి వైసిపి నాయకులు మానుకోవాలని హితవు పలికారు. రైతులకు అవసరమైన యూరియాలను ప్రభుత్వం పిఏసిఎస్ ద్వారా పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. రాబోయే అవసరాన్ని దృష్టిలో ఉంచుకొని కాకినాడ పోర్టుకు యూరియా దిగుమతులు చేశారని తెలిపారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలు ఏడాది కాలంలోనే అమలు చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బొంది కాశీ విశ్వనాథ్, శ్రీరాంపురం పిఏసిఎస్ అధ్యక్షులు చిక్కాల శ్రీనివాసరావు, పెదిరెడ్డి శ్రీను, మజ్జూరి నారాయణరావు, గూటూరు శ్రీనివాసరావు, దేవవరపు ఆనంద్ కుమార్, పల్లా విలియం కేరి, గొల్లపల్లి నాగు, రాజాన ఆది, అనిశెట్టి వెంకట సూరి తదితరులు పాల్గొన్నారు.

వైసిపి నాయకుల ముందస్తు అరెస్టులు దుర్మార్గం

విశాలాంధ్ర-కోటవురట్ల: రైతు సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీయడానికి సిద్ధమైన వైసీపీ నాయకులను ముందస్తు అవసరస్తులు చేయడం దుర్మార్గమైన చర్యని మండల వైసిపి నాయకులు మండిపడ్డారు. మంగళవారం రైతులకు యూరియా కొరత, బ్లాక్ మార్కెట్లో అమ్మకాలపై వైసిపి అధినాయకత్వం ఇచ్చిన పిలుపు మేరకు నిరసనకు సిద్ధమైన వైసిపి నాయకులను ముందస్తుగా పోలీసులు హౌస్ అరెస్టు చేశారు. మాజీ ఎమ్మెల్సీ డివి సూర్యనారాయణరాజుని తంగేడు తన స్వగృహంలో మంగళవారం ఉదయం ఎస్సై రమేష్, ఏఎస్ఐ గంగరాజు హౌస్ అరెస్టు చేశారు. పాములవాకలో వైసిపి మండల అధ్యక్షులు కిలాడి శ్రీనివాసరావు తన ఇంటి వద్ద అదుపులోకి తీసుకున్నారు. వివిధ గ్రామాలకు చెందిన వైసిపి ప్రజా ప్రతినిధులను, నాయకులను ఆయా గ్రామాల్లో పోలీసులు ముందస్తుగా హౌస్ అరెస్టులు చేశారు. ప్రభుత్వం చేపట్టిన ముందస్తు అరెస్టులపై మండల వైసీపీ నాయకత్వం మండిపడింది. ఖరీఫ్ సీజన్లో రైతులందరికీ అవసరమైన యూరియా, పొటాషియం ఎరువులను అందించ వలసిన ప్రభుత్వం కృత్రిమ కొరతను సృష్టించి రైతులను ఇబ్బందులు పెట్టడం తగదని మండిపడ్డారు. బ్లాక్ మార్కెట్లో ఉన్న యూరియా, పొటాషియం నిల్వలను బయటకు తీసి రైతులందరికీ సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. హౌస్ అరెస్ట్ చేసిన మాజీ ఎమ్మెల్సీకి పలువురు వైసిపి నాయకులు సంఘీభావం తెలిపి రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

మండల తెలుగు యువత అధ్యక్షుడిగా లోవరాజు

విశాలాంధ్ర -యస్.రాయవరం: మండల తెలుగు యువత అధ్యక్షుడిగా కోడ లోవరాజు ను నియమితులయ్యారు రేవు పోలవరం గ్రామానికి చెందిన ఈయనను నియమించడంతో రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత కు కృతజ్ఞతలు తెలియజేశారు పార్టీ ఆశయాలు యువత అభివృద్ధి కృషి చేస్తానని ఆయన తెలిపారు లోవరాజు ను మాజీ ఎంపీపీ వై .వినోద్ రాజు ,మండల టిడిపి అధ్యక్షులు అమలకంటి అబద్ధం,కొరుప్రోలు పిఏసిఏస్ చైర్మన్ గుర్రం రామకృష్ణ మాజీ సర్పంచ్ ఎన్ .వెంకటరాజు ఘనంగా సన్మానించారు.

నష్టపోయిన ఆటో కార్మికులను ఆదుకోవాలి : బొడ్డేడ

విశాలాంధ్ర-మునగపాక: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రాష్ట్రంలో ఉచిత బస్సు పథకంతో ఆటో కార్మికుల జీవితాలు రోడ్డున పడ్డాయని,వారికి రాష్ట్ర ప్రభుత్వం తగిన న్యాయం చేయాలని వైసీపీ రాష్ట్ర కార్యదర్శి,అరకు పార్లమెంటరీ పరిశీలకులు బొడ్డేడ ప్రసాద్ కోరారు.ఈ మేరకు మునగపాక మెయిన్ రోడ్డులో మంగళవారం బంద్ నిర్వహిస్తున్న ఆటో డ్రైవర్లకు ప్రసాద్ వైసీపీ తరపున సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా మహిళలకు ఉచిత బస్సు పథకంను తాము వ్యతిరేకించడంలేదని,అయితే దీని వలన ఉపాధి కోల్పోతున్న ఆటో కార్మికులను ప్రభుత్వ ఆదుకోవాలని ,పెంచిన జరిమానాలు రేట్లు తగ్గించాలన్నారు.గత వైసీపీ ప్రభుత్వ హయాంలో అప్పటి సీఎం జగన్మోహనరెడ్డి ఆటో కార్మికులకు ప్రతి ఏటా 10వేలు చొప్పున ఇచ్చి ఆదుకున్నారని గుర్తు చేశారు.అలాగే ఆటో డ్రైవర్లకు వైసీపీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో నాగులాపల్లి పాల సంఘం అధ్యక్షుడు దొడ్డి బుజ్జి,ఆదారి రాంబాబు,ఆటో కార్మికులు పాల్గొన్నారు.

గొలుగొండ లోఎరువులు కొరత లేదు

విశాలాంధ్ర-గొలుగొండ: మండలంలో ఎరువుల కొలత అనేది లేదని రైతులకు సరిపడే ఎరువులు అందుబాటులో ఉన్నాయని మండల ప్రత్యేక అధికారి డిఎల్పిఓ సత్యనారాయణ స్పష్టం చేశారు మంగళవారం మండలంలో ఏటి గైరంపేట ఎరువుల దుకాణాన్ని డిఎల్పిఓ సత్యనారాయణ మండల వ్యవసాయ అధికారిని సుధారాణి తనిఖీలు చేపట్టారు ఈ సందర్భంగా ఏవో సుధారాణి మాట్లాడుతూ మండలంలో ఏడు రైతు సేవా కేంద్రాలు, ప్రైవేటు ఎరువుల దుకాణాల్లో ఎరువులు అందుబాటులో ఉన్నాయని దీనిపై వ్యవసాయ రైతాంగం ఆందోళన చెందనవసరం లేదని ఆమె తెలిపారు.

ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగులకు సామాజిక పింఛన్ వర్తింపచేయాలి

విశాలాంధ్ర-అనకాపల్లి: ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగులకు వృద్ధులకు ఇచ్చే సామాజిక పింఛన్ వర్తింపజేయాలని ఆర్టీసీ రిటైర్డ్ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షులు విత్తనాలు పోతురాజు ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ. ఎ.పి.ఎస్.ఆర్.టీ.సి.లో సుమారు 30-35సం?ల పాటు అతి తక్కువ వేతనములతో సర్వీసు పూర్తిచేసుకొని, రిటైర్డ్ అయిన తరువాత వచ్చిన డబ్బులతో పిల్లల పెళ్లిళ్లు చేశామని తెలిపారు. పి.ఎఫ్. ఫించన్ నుండి 2014కు ముందు రిటైర్డ్ అయిన వారికి రూ.1000, రూ.-1400. ఆ తర్వాత రిటైర్డ్ అయిన వారికి రూ. 2,000 వస్తుందనిఈ ఫింఛన్ ఏ మాత్రము పెంచడం లేదని అన్నారు.ఈ ఫించనుతో భార్య భర్తలిద్దరు బ్రతకడం చాలా కష్టంగా ఉందని ఈ వయస్సులో కొంత మంది పిల్లల ఆదరణ లేక చిన్న చిన్న పనులు చేసుకొన్నప్పటికీ బ్రతుకుట భారముగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వము వృద్ధలకు ఇచ్చే టైమ్ సామాజిక ఫించను కోసం ప్రయత్నించగా ఆధార్ కార్డు నెంబరు కొట్టగానే ఉద్యోగి అని వస్తుందని అందువలన మాకు సామాజిక ఫించనురావడం లేదని అన్నారు.అనకాపల్లి పార్లమెంటు నియోజకవర్గ పరిధిలో మా రిటైర్డ్ కార్మికులు సుమారు 10వేలు మంది వరకు ఉన్నారని తెలిపారు.మా ఇ.పి.ఎఫ్. 95 పెన్షన్, 2005 నుండి పి.ఎఫ్. అసిస్టెంటు కమీషనరు విశాఖపట్నంలో వారి ఆఫీసు వద్ద ధర్నాలు చేసినా స్పందన లేదని అన్నారు. అనకాపల్లి జిల్లా అయినందున మాకు కమ్యూనిటీ హాల్ మంజూరు చేయాలని కోరారు. మాహృదయ విదారకమైన పరిస్థితులను ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళి రిటైర్డ్ కార్మికులకు కూడా వృద్ధులకు ఇచ్చు సామాజిక ఫించన్ కు అర్హత కల్పించాలని కోరారు. ..

ఎరువులు అక్రమ నిల్వచేస్తే చర్యలు తప్పవు

డయల్ యువర్ కలెక్టర్ కు 11 కాల్స్

కలెక్టర్ డా.బి.ఆర్.అంబెద్కర్

విశాలాంధ్ర-విజయనగరం: ఎరువుల అక్రమ నిల్వలు చేసే వారి పై చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబెద్కర్ తెలిపారు . మంగళవారం నిర్వహించిన జిల్లా కలెక్టర్ ఫోన్ ఇన్ కార్యక్రమంలో 11 మంది రైతులు ఫోన్ చేసి కలెక్టర్ తో మాట్లాడటం జరిగింది. ముఖ్యంగా మెరకముడిదం సంతకవిటి దత్తరాజేరు గుర్ల గంట్యాడ చీపురుపల్లి పూసపాటిరేగ మండలం నుంచి ఈ కాల్స్ రావడం జరిగింది. రైతులందరూ కూడా తమకు 50 శాతం మాత్రమే రెండవ దఫా ఎరువులు అందాయని ఇక వారం పది రోజుల్లో రెండో దఫా ఎరువులు అనగా యూరియా వేయాల్సిన అవసరం ఉందని కలెక్టర్ గారికి తెలియజేయడం జరిగింది. జిల్లా కలెక్టర్ స్పందిస్తూ ప్రస్తుతం మన జిల్లాలో 400 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉన్నదని రానున్న మూడు రోజుల్లో ఐపిఎల్ కంపెనీ ద్వారా 1000 మెట్రిక్ టన్నులు మరియు కోరమాండల్ కంపెనీ ద్వారా 1000 మెట్రిక్ టన్నులు జిల్లాకు చేరడంతోని ఇవన్నీ కూడా రైతులకు సరఫరా చేయడం జరుగుతుందని అదేవిధంగా ఈనెల 25వ తారీకు లోపు ఇంకొక మూడు వేల మెట్రిక్ టన్నులు యూరియా జిల్లాకు రానున్నదని తెలియజేయడం జరిగింది. అదేవిధంగా రైతు సేవ కేంద్రాల్లో యూరియా తీసుకున్న రైతుల లిస్టు తయారుచేసి ప్రైవేట్ వ్యాపారస్తులకి ఇవ్వడం ద్వారా ఒకే రైతు రెండు చోట్ల ఎరువులు కొనుగోలు చేయకుండా కూడా చర్యలు తీసుకోవడం జరుగుతుందని అలాగే ప్రైవేటు వ్యాపారుల వద్ద యూరియా కొనుగోలు చేస్తున్న రైతుల యొక్క లిస్టును కూడా రైతు సేవ కేంద్రాల్లో ఉంచి ఈ డూప్లికేషన్ అనేది అరికట్టడం జరుగుతుందని కూడా తెలియజేయడం జరిగింది. అలాగే అధిక మోతాదులో ఒకే రైతుకు యూరియా విక్రయించిన డీలర్స్ జాబితాను తీసుకొని వారిపై చట్ట పరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుంది కూడా తెలియజేయజేశారు.

మార్లపల్లి అగ్నిప్రమాద బాధితులకు రెడ్‌క్రాస్, ఎమ్మెల్యే చే సాయం

విశాలాంధ్ర-ఎల్.కోట: మార్లపల్లిగ్రామంలో ఇటీవల జరిగిన అగ్నిప్రమాదంలో ఇళ్లు కోల్పోయిన ఐదు కుటుంబాలకు ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం వంట పాత్రలు, రగ్గులు, మరియు బియ్యం పంపిణీ చేశారు.స్థానిక ఎమ్మెల్యే మరియు రెడ్ క్రాస్ లైఫ్ మెంబర్ కోళ్ల లలిత కుమారి బాధితులకు ఈ సహాయం అందజేశారు. ఆమె మాట్లాడుతూ విపత్తుల సమయంలో రెడ్ క్రాస్ అందించే సేవలు ప్రశంసనీయం అన్నారు. కార్యక్రమంలో డాక్టర్ పి.వరలక్ష్మి, తహసిల్దార్ శ్రీనివాసరావు, ఎ. మల్లేశ్వరరావు పాల్గొన్నారు.

పేదల అభ్యున్నతే జనసేన లక్ష్యం

పార్టీలో 50 కుటుంబాలు చేరిక

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: ప్రజాసంక్షేమం, పేదల అభ్యున్నతే జనసేన లక్ష్యమని రాష్ట్ర తూర్పు కాపు కార్పొరేషన్ చైర్మన్ పాలవలస యశస్వి, జనసేన నేత గురాన అయ్యలు అన్నారు. విజయనగరం 6 వ డివిజన్ నుండి 50 కుటుంబాలకు చెందిన వాళ్ళు పాలవలస యశస్వి, గురాన అయ్యలు సమక్షంలో మంగళ వారం వైకాపా నుండి జనసేన పార్టీలో చేరారు. వీరికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పాలూరి శివ, కోట్ల అప్పలరాజు, పోదులపు సంతోష్, జమ్మూ హరికృష్ణ, పెనుమజ్జి కిషోర్ కుమార్, కోట్ల మోహన్, కెల్లా దిలీప్, కిలారి మోహన్, నడిపేన రాజేష్, పాలూరి కిరణ్ కుమార్, కోరాడ సంతోష్ కుమార్, కెల్లా ఈశ్వర్, కెల్లా భీష్మ, రౌతు రవీంద్ర తదితరులు పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పాలవలస యశస్వి, గురాన అయ్యలు మాట్లాడుతూ ప్రజా ప్రయోజనాల పట్ల నిబద్ధత, నిజాయితీ, ప్రజాస్వామ్యంపై గౌరవం ఉన్నటువంటి పవన్ కళ్యాణ్ లాంటి నాయకులు ప్రస్తుత రాజకీయ వ్యవస్థలో చాలా అరుదన్నారు.ఆయన నాయకత్వంలో పనిచేయడం అదృష్టమన్నారు. పల్లె పండుగ కార్యక్రమం ద్వారా గ్రామాల్లో అభివృద్ధికి బాటలు పడ్డాయని వెల్లడించారు. ఎన్నడూ లేని విధంగా పంచాయతీరాజ్ శాఖ పని చేస్తోందని, అంతే కాకుండా రాష్ట్రంలో అవినీతి లేకుండా అభివృద్ధి పనులు జరుగుతున్నాయని వ్యాఖ్యానించారు. రూపాయి లంచం లేకుండా, సిఫార్సులు లేకుండా బదిలీలు జరిగాయని అన్నారు. స్థానిక ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని నియోజకవర్గంలో పార్టీని బలోపేతం చేయదానికి అందరూ చిత్తశుద్ధితో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గానికి చెందిన జనసేన నేతలు రౌతు సతీష్, దువ్వరాము,పీతల లక్ష్మీ, చెల్లూరి ముత్యాలనాయుడు, బొబ్బది చంద్రునాయుడు, మోపాద అనిల్,పతివాడ చంద్రశేఖర్, దాసరి యోగేష్ ,డాక్టర్ మురళి తురాల శ్రీనివాస్,పుప్పాల అప్పలరాజు,సైలాడ అనిల్, ఎంటి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

జీడిమామిడి పంటపై రైతులకు శిక్షణ

విశాలాంధ్ర-వేపాడ: మండలంలోని కొండగంగు పూడి గ్రామంలో మంగళవారం ఉద్యానశాఖ ఆధ్వర్యంలో జీడిమామిడి పంటపై రైతులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు.ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా కృషి విజ్ఞాన కేంద్రం (కేవీకే) ఉద్యాన శాస్త్రవేత్త ఎస్.శ్రీనివాసరాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీడిమామిడి తోటలలో కొమ్మ కత్తిరింపు విధానం, ఎరువుల యాజమాన్యం,చీడపీడల నివారణపై రైతులకు వివరించారు.ముదురు జీడి తోటలలో కాండం తొలుచు పురుగు అధికంగా ఉంటుందని, ప్రారంభ దశలో గుర్తించి ఇనుప చువ్వతో పురుగును తొలగించి,లీటరు నీటికి 5 మి.లీ. వేపనూనె ద్రావణం పిచికారీ చేయాలని సూచించారు. అదేవిధంగా టీదోమ నివారణకు లీటరు నీటికి 2.5 మి.లీ.క్లోరోపేరిఫాస్ కలిపి పిచికారీ చేయాలని తెలిపారు.జీడితో పాటు అనాసను అంతర పంటగా వేసుకుంటే అదనపు ఆదాయం పొందవచ్చని రైతులను ప్రోత్సహించారు. జిల్లా ఉద్యానశాఖ అధికారి సి.హెచ్. చంద్రశేఖర్ రావు మాట్లాడుతూ ఉద్యాన శాఖ ద్వారా అమలవుతున్న పథకాలపై రైతులకు వివరించారు. అలాగే గ్రామంలో వైవిధ్యమైన పంటలతో పాటు తేనెటీగల పెంపకాన్ని ప్రోత్సహిస్తే రైతులకు అదనపు ఆదాయం లభిస్తుందని,తేనెటీగల పరగ సంపర్కం వలన పంటల దిగుబడి పెరుగుతుందని వివరించారు.ఈ కార్యక్రమంలో ఉద్యాన శాఖ అధికారిణి పి. పద్మ, వ్యవసాయ అధికారిణి ఎం. స్వాతి, సభల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ శ్రావణి, హార్టికల్చర్ అసిస్టెంట్, అగ్రికల్చర్ అసిస్టెంట్లు, గ్రామ సర్పంచ్,గలారీ బంగారయ్య,వైస్ ఎంపీపీ దాయిరి ముత్యాలమ్మ,మాజీ సర్పంచ్ చల్ల వెంకటరావుతో పాటు రైతులు పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ

విశాలాంధ్ర-భోగాపురం: నెల్లిమర్ల నియోజక వర్గానికి చెందిన రెండు కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మొత్తం 2,46,244 ఆర్థిక సహాయం మంజూరైంది. ఈ నిధులను ముంజేరు పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే లోకం నాగమాధవి లబ్ధిదారులకు అందజేశారు. జొన్నాడ గ్రామానికి చెందిన అట్టాడ ఈశ్వరమ్మకు 1,15,600, పూసపాటిరేగ మండలం, కొల్లాయి వలస గ్రామానికి చెందిన చెట్ల బంగారమ్మకు 1,30,644 ఈ సహాయం అందిన తర్వాత లబ్ధిదారులు వారి కుటుంబ సభ్యులు కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

కస్తూర్బా గాంధీ పాఠశాలను ప్రారంభించిన బేబీ నాయనా

విశాలాంధ్ర-రామభద్రపురం: మండలంలోని బుసాయ వలస గ్రామంలో ఇటీవల కోటి అరవై లక్షల రూపాయలతో నిర్మించిన కస్తూర్బా గాంధీ పాఠశాల భవనమును బొబ్బిలి శాసనసభ్యులు బేబీ నాయన మంగళవారం ప్రారంభించారు. అనంతరం పాఠశాలలో ఉన్న బాలికల సమస్యలపై ఆరా తీశారు. వారితో కాసేపు సెటిల్ బ్యాట్మింటు ను ఆడారు. బాలికలందరూ బాగా చదువుకుని తల్లిదండ్రులకు గురువులకు గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. అనంతరం జాతీయ రహదారి నుంచి నరసాపురం వెళ్లే రహదారికి 50 లక్షల రూపాయల నిధులతో బీటీ రోడ్డు నిర్మాణమునకు భూమి పూజ చేశారు. ఆ గ్రామ సర్పంచ్ వెంకటరమణ ఇటీవల నిర్మించిన సిమెంట్ రోడ్డు గ్రామం నుంచి స్మశానం వరకు18 లక్షల 50 వేల రూపాయల నిధులతో నిర్మించిన రోడ్డును ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడారు సూపర్ సిక్స్ పథకాలతో కూటమి ప్రభుత్వం అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని కొనియాడారు. ఈ కార్యక్ర మంలో బొబ్బిలి బుడ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ మాజీ శాసనసభ్యులు తెంటు లక్ష్మీ నాయుడు, తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మడక తిరుపతిరావు, జిల్లా బీసీ సెల్ తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు కరోతి తిరుపతిరావు, పలువురు సర్పంచులు ఎంపీటీసీలు తెలుగు తమ్ముళ్లు పాల్గొన్నారు.

బెల్ట్ షాపులను నియంత్రించాలి



విశాలాంధ్ర-గజపతినగరం: మండలంలోని వివిధ గ్రామాల్లో మరియు పట్టణంలో పెరిగిన మద్యం బెల్ట్ షాపులను అధికారులు తక్షణమే నియంత్రించాలని బిజెపి మండల పార్టీ అధ్యక్షులు భాస్కరరావు మొదటిగా తాసిల్దార్ రత్నకుమార్, మరియు స్థానిక ఎస్సై కిరణ్ కుమార్ నాయుడుకు వేరువేరుగా వినతి పత్రాలను సోమవారం అందజేశారు అనంతరం పేదలు మద్యం తాగి ఆరోగ్యాన్ని పాడు చేసుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు సత్యనారాయణ, కార్యవర్గ సభ్యులు పాపినాయుడు తదితరులు పాల్గొన్నారు.

అన్నదాత పోరు కార్యక్రమం నకు తరలి వెళ్ళిన వైసిపీ నాయకులు

విశాలాంధ్ర-జామి: విజయనగరం ఆర్డీవో కార్యాలయం వద్దకు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పిలుపునిచ్చిన రైతున్న పోరుబాట కార్యక్రమం మంగళవారం యస్ కోట మాజీ ఎమ్మెల్యే, సమన్వయకర్త కడుబండి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో భీమసింగి కర్మాగారం మెయిన్ వద్ద నుంచి ర్యాలీ గా తరలివెళ్లారు. ఈసందర్భంగా కడుబండి శ్రీనివాసరావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రైతులను యూరియా కోసం చాలా ఇబ్బందులు పడుతున్నారు అని అవేదన వ్యక్తం చేశారు. రైతులకు సకాలంలో యూరియా అందించడం లో కూటమి ప్రభుత్వం ఘోరంగా విఫలమయ్యింది అని అన్నారు. ఈకార్యక్రమంలో జిసిసి మాజీ చైర్మన్ శోభ స్వాతిరాణి, జెడ్పీటీసీ గొర్లె సరయు, ఎంపిపి సబ్బవరపు అరుణ, మండల వైసిపి పార్టీ అధ్యక్షుడు గొర్లె రవికుమార్, వైసిపి పార్టీ అర్టీ ఏ విభాగం జిల్లా అధ్యక్షుడు అప్పాన సుబ్రహ్మణ్యం, గజపతినగరం ఎయంసి మాజీ డైరెక్టర్ పిన్నింటి అప్పలనాయుడు,పలుగ్రామాల సర్పంచ్ లు,యంపిటిసి సభ్యులు పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

జ్యోతిబాపూలే పాఠశాల ప్రిన్సిపాల్ పురుషోత్తం ను సన్మానించిన ఎమ్మెల్యే బేబీనాయన

విశాలాంధ్ర-బొబ్బిలి: నియోజకవర్గం, కోమటిపల్లి గ్రామ మహాత్మ జ్యోతిబాపూలే ఏపీ బీసీ సంక్షేమ గురుకుల పాఠశాల 2018 సంవత్సరంలో మంజూరు చేసింది. అపపటి నుండి ప్రిన్సిపాల్ గుణుపూర్ పురుషోత్తం సారధ్యములో 2020బి2021 సంవత్సరం నుండి 2024-2025 సంవత్సరం వరకు ప్రతి సంవత్సరము పదివతరగతిలో 100 శాతం ఉత్తీర్ణత సాధించడం, 2021బి2022 సంవత్సరంలో ఎం జె పి సొసైటీలో స్టేట్ లెవెల్ సైన్స్ ఫెయిర్ లో ప్రథమ స్థానం, 2024బి25 సంవత్సరంలో బీసీ సొసైటీలో 592 మార్కులతో ద్వితీయ స్థానము 591 మార్కులతో తృతీయ స్థానం సాధించారు. అదేవిధంగా మండలంలో 592 మార్కులతో ప్రథమ స్థానము, 2024బి2025 సంవత్సరములో స్పోర్ట్స్ ఎక్సెన్స్ అవార్డును జిల్లా స్థాయిలో సాధించారు. ఇప్పటివరకు 41 త్రిబుల్ ఐటీ సీట్లు వచ్చాయి. ఎం జె పి సొసైటీలో మంత్ర టీం వారు నిర్వహిస్తున్న ప్రతి కార్యక్రమంలోనూ ఈ పాఠశాల సిబ్బంది ఉత్సాహవంతంగా పాల్గొంటారు.ఉత్తమ ప్రతిభ కనపరిచినందుకుగాను 2024 - 2025 సంవత్సరంలో సూపర్ స్కూల్ అవార్డుకి కూడా ఎంపికైనది. పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తున్న ప్రిన్సిపాల్ గుణుపూరు పురుషోది బొబ్బిలి కోటలో ఆర్.వి.ఎస్.కే.కే.రంగారావు (బేబీ నాయన) సత్కరించారు.

మెగా జాబ్ మేళా

విశాలాంధ్ర-రాజాం : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ మరియు గవర్న మెంట్, ఐ.టి.ఐ., రాజాం వారి సంయుక్త ఆధ్వర్యంలో ఉపాధికల్పనలో భాగంగా ఎస్.ఎస్.సి. ఇంటర్మీడియట్, ఐ.టి.ఐ, డిప్లొమా, డిగ్రీ, బి. టెక్, ఏదయినా పి.జి లలో ఉత్తీర్ణత సాదించి వయస్సు 18 నుండి 35 సవత్సరములు మధ్య ఉన్నటువంటి నిరుద్యోగ యువతి యువకులకు 11న అనగా గురువారం ఉదయం 9నుంచి గవర్న మెంట్ ఐ.టి.ఐ, రాజాం నందు మెగా జాబు మేళా నిర్వహించడం జరుగుతుంది. ఈ జాబు మేళా కు 12 బహుళ జాతి కంపెనీలు హాజరు అయి అర్హత కలిగిన అభ్యర్థులను వారి కంపెనీ లో ఎంపిక చేసుకోవటం జరుగుతుందికావున ఆసక్తి కలిగిని నిరుద్యోగ యువతి యువకులు తమ వివరములను https://naipunyam.ap.gov.in వెబ్ సైట్ నందు తప్పనిసరిగా నమోదు చేసుకొని, అడ్మిట్ కార్డు తో పాటుగా రెస్యూమ్, ఆధార్ కార్డు, విద్యార్హత సర్టిఫికేట్లు ఒరిజినల్ మరియు జెరాక్స్. 1 పాస్పోర్ట్ సైజ్ ఫోటోతో ఉదయం 9 గంటలకు జాబు మేళా జరుగు ప్రదేశంలో హాజరు కావలసినదిగా గవర్నమెంట్, ఐ.టి.ఐ., రాజాం ప్రిన్సిపాల్ భాస్కరరావు కోరడమైనది. మరిన్ని వివరములకు నెంబర్ 7286042743 లేదా టోల్ ఫ్రీ 9988853335 నందు సంప్రదించగలరు.

యూరియా మీ చెంతకు కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి

విశాలాంధ్ర - డెంకాడ: సింగవరం గ్రామంలో డెంకాడ మండల స్పెషల్ ఆఫీసర్, జిల్లా ఉద్యానవన అధికారి చంద్రశేఖరరావు మంగళవారం యూరియా మీ చెంతకు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ వరి పంటకు సంబంధించి యూరియాను రెండు విడతలుగా వేయాలని ఒక్కొక్క విడతకు ఒక ఎకరానికి 25 కిలోలు చొప్పున యూరియా వాడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ అధికారి ఎం.రాజారావు, మండల వ్యవసాయ అధికారిణి టి.సంగీత, వ్యవసాయ విస్తరణ అధికారి బి.రామకోటి, గ్రామ వ్యవసాయ సహాయకులు జయలక్ష్మి రైతులు పాల్గొన్నారు.

పాత కొప్పెర్ల వినాయక ఉత్సవ కమిటీకి బావిశెట్టి ఆర్థిక సహాయం

విశాలాంధ్ర-పూసపాటిరేగ: పాత కొప్పెర్ల గ్రామంలో వినాయక నవరాత్రుల సందర్భంగా మండపాన్ని ఏర్పాటు చేసి భక్తిశ్రద్ధలతో వేడుకలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా గ్రామంలోని వినాయక ఉత్సవ కమిటీకి బావిశెట్టి నారాయణరావు రూ.15,000/- ఆర్థిక సహాయం అందించారు. కమిటీ సభ్యులు ఆయనను కలసి వినాయక స్వామివారి విగ్రహం ముందర సహాయాన్ని స్వీకరించారు. నవరాత్రి వేడుకలు విజయవంతంగా కొనసాగేందుకు సమాజంలోని ప్రతి ఒక్కరూ భక్తిప్రేరణతో ముందుకు రావాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బావిశెట్టి నారాయణరావుతో పాటు రాజారావు, నాగబాబు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

11 నుంచి విద్యార్థులకు క్రీడా పోటీల ఎంపికలు

విశాలాంధ్ర - రేగిడి: రేగిడి మండలంలో ఉన్న అన్ని ఉన్నత పాఠశాలలో 14 సంవత్సరముల లోపు బాలబాలికలకు, అలాగే 17 సంవత్సరముల లోపు బాల బాలికలకు కబడ్డీ, కోకో, వాలీబాల్, బ్యాడ్మింటన్, చెస్, యోగ, అథ్లెటిక్స్ క్రీడలలో సెలక్షన్స్ మండల స్థాయిలో పనసలవలస జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జరుగుతుందని మండల విద్యాశాఖ మంత్రి వరప్రసాదరావు తెలిపారు. ఈనెల 11 నుంచి 12 వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. పై క్రీడాంశాల నిర్వహణకు క్రీడా మైదానాలు సిద్ధం చేయుటకు మండలంలో గల అందరూ వ్యాయామ ఉపాధ్యాయులు 10 నుండి పనసల వలస ఉన్నత పాఠశాలకు హాజరు అయ్యేటట్లుగా చర్యలు తీసుకోవాల్సిందిగా కోరారు.

రేషన్ డీలర్లకు కొత్త ఈపోస్ యంత్రాల పంపిణీ

విశాలాంధ్ర - భోగాపురం: భోగాపురం, పూసపాటిరేగ మండలాలకు చెందిన 79 మంది రేషన్ డీలర్లకు ప్రభుత్వ ఆదేశాల మేరకు మంగళవారం కొత్త ఈపోస్ యంత్రాలను పంపిణీ చేశామని సిహెచ్ డిటి మురళి తెలిపారు. ఈ ఆధునిక యంత్రాల ద్వారా లబ్ధిదారులు స్మార్ట్ రైస్ కార్డులోని క్యూ ఆర్ కోడ్ స్కాన్ చేసి సులభంగా రేషన్ అందించవచ్చు అన్నారు. కొత్త ఈపోస్ యంత్రాలు అందుబాటులోకి రావడంతో రేషన్ పంపిణీ మరింత పారదర్శకంగా, వేగవంతంగా, సౌకర్యవంతంగా సాగనుందని వెల్లడించారు.

పాఠశాలలు అభివృద్ధి చెందాలి

విశాలాంధ్ర-వేపాడ: మండలంలోని కే.జి.పూడి పంచాయతి శివారు బంగారయ్యపేట, ఎంపీపీ పాఠశాలను జీటిడబ్ల్యుహెచ్ఎస్ పాఠశాలను ఎంఈఓ పి.బాల భాస్కరరావు మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా బంగారయ్యపేట పాఠశాలలో పర్యటించి విద్యార్థుల సామర్థ్యాలను అంచనా వేసి, ప్రతి విద్యార్థి చదవడం రాయడం తప్పనిసరిగా నేర్చుకోవాలని ఉపాధ్యాయులకు సూచించారు.

పాఠశాలలో పాఠశాల పరిసరాలు, కిచెన్ గార్డెన్, తరగతి వాతావరణాన్ని పరిశీలించారు. జీటిడబ్ల్యుహెచ్ఎస్ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు విద్యాభ్యాసం, పరీక్షా విధానం, భవిష్యత్తు ప్రణాళికలపై విలువైన సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో సిఆర్పి డి.కోటేశ్వరరావు పాల్గొన్నారు.

యువతకు కేంద్ర పథకాలు చేరువ కావాలి

విశాలాంధ్ర - విజయనగరం కంటోన్మెంట్: యువత అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు మరింత చేరువ కావాల్సిన అవసరం ఉందని జిల్లా యువజన అధికారి ఎన్. ప్రేమ్ భరత్ కుమార్ ఎన్నారు. ఆ పథకాల ప్రయోజనాలను సద్వినియోగం చేసుకోవాలని యువతకు సూచించారు. మేరా యువ భారత్ (మై భారత్) ఆధ్వర్యంలో కేంద్ర యువజన వ్యవహారాల శాఖ ఆదేశాల మేరకు విజయనగరంలోని సీతం కళాశాలలో మంగళవారం ఈ అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా డా.సాయిరాం, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ప్రశాంత్ కుమార్, సెట్విజ్ మేనేజర్ కె.వి.రమణ పాల్గొని ఆయుష్మాన్ భారత్, స్కిల్ ఇండియా వంటి పథకాల ప్రయోజనాలను విద్యార్థులకు విపులంగా వివరించారు. మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ రవిశంకర్ మాట్లాడుతూ రోడ్డు భద్రత, ప్రమాదాల నివారణ, జాగ్రత్త చర్యలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కేంద్ర పథకాలపై ఒక పుస్తకాన్ని విడుదలచేశారు. కార్యక్రమంలో సీతం ఎన్ఎస్ఎస్ కార్యక్రమ అధికారి ఎన్. సతీష్ కుమార్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొని విజయవంతం చేశారు.

సచివాలయాలను తనిఖీ చేసిన ఎంపీడీవో



విశాలాంధ్ర - రాజాం: రాజాం మండలం కంచరాం, రాజయ్యపేట గ్రామ సచివాలయాలను ఎంపీడీవో శ్రీనివాసరావు మంగళవారం ఆకస్మికంగా పరిశీలించారు. సచివాలయ సిబ్బంది ప్రతిరోజూ సమయానికి విధులకు హాజరై, ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆయన ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న సర్వేలను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. గ్రామాల్లో పారిశుద్ధ్యం, తాగునీటి సమస్యలపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ప్రజల సమస్యలను ఆలస్యంలేకుండా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో సూచించారు.

ప్రమాద బీమా చెక్కు అందజేత

విశాలాంధ్ర - రామభద్రపురం: ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన జనసేన పార్టీ కార్యకర్త కోడూరు షణ్ముఖరావు కుటుంబ సభ్యులకు మంగళవారం 5 లక్షల రూపాయల జనసేన పార్టీ ప్రమాద బీమా చెక్కును అందజేశామని బొబ్బిలి నియోజకవర్గం జనసేన పార్టీ అధ్యక్షులు అప్పలస్వామి తెలిపారు. పార్టీ సభ్యత్వం తీసుకుంటే ఐదు లక్షల ప్రమాద బీమా వర్తిస్తుందని అన్నారు. డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు మృతుడు షణ్ముఖరావు భార్య సంతోష్ కుమారి ఖాతాకు ఐదు లక్షలు బదిలీ చేయడం జరిగిందని అన్నారు. జనసేన పార్టీ కార్యకర్తలు అందరూ పార్టీ అండదండలు ఎల్లవేళలా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక జనసేన పార్టీ నాయకులు మహంతి ధనుంజయరావు, శ్యాము తదితరులు పాల్గొన్నారు.

డ్వాక్రా మహిళలకు ఉచిత ఎగ్ కార్ట్‌ల పంపిణీ

విశాలాంధ్ర - విజయనగరం ఫోర్ట్: గ్రామీణ మహిళల ఆర్థికాభివృద్ధి, ప్రజల పోషకాహారానికి కొత్త అడుగు వేసిందని విజయనగరం శాసనసభ్యులు పూసపాటి అతిథి విజయలక్ష్మి గజపతిరాజు అన్నారు. కూటమి ప్రభుత్వం మహిళల ఆర్థిక అభివృద్ధి కొరకు డ్వాక్రా మహిళలకు ఉచితంగా ఒక్కొక్కరికి రూ.50,000/- విలువైన రెండు ఎగ్ కార్ట్‌లను మంగళవారం విజయనగరం పట్టణం బీసీ కోలనీ వద్ద మహిళా ప్రాంగణంలో శాసనసభ్యురాలు పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు దుప్పాడ గ్రామంలో బొబ్బాది అంకయ్యమ్మకి, జొన్నవలస గ్రామంలో గెద్ద అప్పలకొండమ్మకి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సాగునీటి సౌకర్యాలను మెరుగుపరచాలి

భూగర్భ జలాలను పెంచాలి
కలెక్టర్ డా. బిఆర్ అంబేద్కర్

విశాలాంధ్ర - విజయనగరం: వ్యవసాయానికి నీటి సదుపాయాలను మెరుగు పరచాలని, భూగర్భ జలాల పెంపునకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆదేశించారు. వివిధ ప్రాజెక్టుల ఇంజనీర్లు, ప్రభుత్వ శాఖల అధికారులతో తమ చాంబర్‌లో మంగళవారం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ఎక్కువ వ్యవసాయం చిన్నచిన్న చెరువులపైనే ఆధారపడి ఉందన్నారు. అందువల్ల చెరువులను మరమ్మతు, అభివృద్ధి చేసి, నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచాల్సిన అవసరం ఉందన్నారు. దీనికోసం చెరువులను సర్వే చేసి, వాటి అభివృద్ధికి సమగ్ర ప్రణాళికలను రూపొందించాలని ఆదేశించారు. రోజుకు కనీసం 100 చొప్పున చెరువులను పరిశీలించి, వారం లోపల 800 చెరువుల అభివృద్ధికి ప్రాజెక్టు రిపోర్టులను సిద్ధం చేయాలని అన్నారు. ఆర్ఆర్ఆర్ పనులపై సమీక్షించారు. జిల్లా నీటి యాజమాన్య సంస్థ ఆధ్వర్యంలో చెక్ డ్యామ్‌లు, ఫారమ్ పాండ్స్ నిర్మాణం వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. దీనికోసం త్వరగా అనుమతులు తీసుకొని పనులను మొదలు పెట్టాలని సూచించారు. ఈ సమావేశంలో ఇరిగేషన్ ఎస్ఈ ఆర్.అప్పారావు, ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఈ ఎస్.కవిత, ఇరిగేషన్ విజయనగరం డివిజన్ ఈఈ ఎన్‌వి రమణ, పార్వతీపురం ఈఈ డిఎస్.ప్రదీప్, డ్వామా పిడి శారదాదేవి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

వైసీపీ అన్నదాత పోరుకు విశేష స్పందన

విశాలాంధ్ర - బొబ్బిలి: రైతులకు యూరియా ఎరువులు బ్లాక్ మార్కెట్‌పై అన్నదాత పోరు రైతన్నకు బాసటగా ప్రతిపక్ష నేత మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి రాష్ట్రవ్యాప్తంగా ఇచ్చిన పిలుపులో భాగంగా బొబ్బిలిలో మాజీ ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన్న అప్పలనాయుడు, మాజీ పార్లమెంటు సభ్యులు బెల్లాన్ని చంద్రశేఖర్‌లు గజపతినగరం, బొబ్బిలి నియోజకవర్గం పరిధిలో గల వైసీపీ నాయకులు, కార్యకర్తలు చేపట్టిన కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. నాయకులు పాల్గొని ర్యాలీ కార్యక్రమం చేయడానికి సిద్ధపడుతుండగా స్థానిక డిఎస్పి భవ్య రెడ్డి, రూరల్ సిఐ నారాయణరావు, పట్టణ సిఐ సతీష్ కుమార్, ఎస్సై రమేష్‌లు మాజీ ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన్న అప్పలనాయుడును కలిసి అన్నదాత రైతు పోరు ర్యాలీకి అనుమతి లేదని , 15 మంది నాయకులు రెవిన్యూ డివిజనల్ అధికారి కార్యాలయానికి వెళ్లి వినతి పత్రం అందజేయాలని పోలీసులకు సహాయ సహకారాలు అందించాలని కోరారు. అనంతరం రెవిన్యూ డివిజనల్ అధికారి రామ్మోహన్ రావు లేకపోవడంతో కార్యాలయ సిబ్బందికి ఎరువులు యూరియా బ్లాక్ మార్కెట్‌పైన పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో మాజీ రాష్ట్ర కొప్పల వెలమ సంఘ రాష్ట్ర నాయకులు నెక్కలి నాయుడు బాబు, మాజీ ఏఎంసీ చైర్మన్ ఇంటి గోపాలరావు, మాజీ మున్సిపల్ చైర్మన్ వెంకట మురళీ కృష్ణారావు, వైసీపీ జిల్లా ప్రచార కార్యదర్శి బొద్దల సత్యనారాయణ, మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు కొట పెద రాములు, పాలవలస ఉమామహేశ్వరరావు, న్యాయవాదులు మజ్జి జగన్నాథం, దామోదర్, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలి

బొబ్బిలి ఎమ్మెల్యే బేబీ నాయన

విశాలాంధ్ర - బాడంగి: విద్యాభివృద్ధి కోసం ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ముందుకు సాగాలని ఎమ్మెల్యే బేబీ నాయన అన్నారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో విద్యార్థులకు ఏర్పాటుచేసిన వసత గృహం సముదాయాన్ని మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం విద్యాభివృద్ధి కోసం అనేక కార్యక్రమాలను చేపట్టడంతో పాటు సౌకర్యాల్లో కల్పనలో కూడా ముందుంటుందని అన్నారు. విద్యా ప్రగతి తోనే రాష్ట్ర ప్రగతి ఉంటుందని విద్యార్థులందరూ ఈ విషయాన్ని గ్రహించి బాగా చదువుకుని పాఠశాలకు ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు పేరు తీసుకురావాలని అన్నారు. బుడా చైర్మన్ తెంటు లక్ష్మునాయుడు మాట్లాడుతూ విద్యార్థుల కోసం ఏర్పాటుచేసిన వసతి గృహాన్ని బాలికలు సద్వినియోగం చేసు కోవాలని కోరారు.

ఈ కార్యక్ర మంలో పిడి రామారావు, ఎం ఈఓ లక్ష్మణ్ దొర, రాజేశ్వరి, వైస్ ఎంపీపీ సింగిరెడ్డి భాస్కరరావు, ఎంపిటిసి దేవరపల్లి శ్రీనివాసరావు పాలవలస గౌరి, సర్పంచ్ కంటి రమేష్, కోపరేటివ్ బ్యాంక్ చైర్మన్ లచ్చు పతుల సత్యం, టీడీపీ మండల అధ్యక్షులు రవిబాబు, సర్పంచ్ చిరంజీవి పాల్గొన్నారు.

నేటి నుంచి సిమ్స్ చర్చ్ 150 వసంతాల వేడుకలు

ఐదు రోజుల పాటు క్రైస్తవ మహా సభలు
మూడు రోజుల పాటు సౌత్ ఇండియా యూత్ కన్వెన్షన్
సంఘ మిత్ర డా. ఆర్ ఎస్ జాన్ వెల్లడి

విశాలాంధ్ర - విజయనగరం టౌన్: మత సామరస్యానికి నెలవైన విజయనగరంలో అతి పెద్ద క్రైస్తవ సమాజంగా పేరెన్నికగన్న సిమ్స్ మెమోరియల్ బాప్టిస్ట్ (ఎస్ఎంబి) చర్చ్ 150 వసంతాల వేడుకలు బుధవారం నుంచి ప్రారంభమౌతాయని సిమ్స్ చర్చ్ సంఘమిత్ర డాక్టర్ ఆర్ఎస్ జాన్ వెల్లడి చేశారు. మంగళవారం సాయంత్రం సిమ్స్ చర్చ్‌లో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో వేడుకల వివరాలను తెలిపారు. ఎంతో చారిత్రక నేపథ్యం కలిగిన విజయనగరం సిమ్స్ చర్చ్ కెనడా మేరీ టైం బాప్టిస్టు మహా సభకు చెందిన డాక్టర్ సేన్ ఫోర్డ్ భీమిలి నుంచి ఇక్కడకు విచ్చేసి 1875 నవంబర్ 19-22 తేదీల్లో ఇక్కడ సంఘాన్ని స్థాపించి యాభై ఏళ్ళు పాటు క్రైస్తవ ఆధ్యాత్మిక సేవలతో పాటు విద్యాభివృద్ధికి కృషి చేశారని పేర్కొన్నారు. తర్వాత కాలంలో దీనిని సిమ్స్ మెమోరియల్ బాప్టిస్ట్ చర్చ్‌గా నామకరణం చేయడం జరిగిందన్నారు. అలా సిమ్స్ స్థాపితమై నేటికి 150 వసంతాలు పూర్తి చేసుకుని, 151 వ వార్షికంలో అడుగుపెట్టడం శుభదాయకమన్నారు. అందుకోసమే ఈ ఉత్సవాలను విజయనగరం క్రైస్తవ సమాజానికి తలమానికంగా అత్యంత ఘనంగా నిర్వహించ తలపెట్టామన్నారు. అందులో భాగంగా బుధవారం ఉదయం 10 గంటలకు జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ముఖ్య అతిథులుగా విచ్చేసి ఈ వేడుకలు ప్రారంభిస్తారని తెలిపారు. ఈనెల 14వ తేదీ మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఐదు రోజుల పాటు 'విజయనగరం క్రైస్తవ మహా సభలు' నిర్వహించనున్నట్టు తెలిపారు. ఈ క్రైస్తవ మహా సభలకు ప్రముఖ దైవజనులైన రాజమండ్రి జాన్ వెస్లీ, మదనపల్లి రాజ శేఖర్, పలమనేరు వేద నాయకం, బెంగళూరు బెన్నీ ప్రసాద్, తిరుపతి హేమలత ప్రభ, హైదరాబాద్ వడ్డే నవీన్, విజయనగరం వై ప్రభాకర్ తదితరులు హాజరై తమ వాక్య సందేశాల ద్వారా క్రైస్తవ సమాజాన్ని ఉజ్జీవ పరచనున్నట్టు జాన్ పేర్కొన్నారు. మరీ ముఖ్యంగా ఈ 150 వసంతాల వేడుకల్లోనే ' సౌత్ ఇండియా యూత్ కన్వెన్షన్'ను సెప్టెంబర్ 11 నుంచి 13 వరకు మూడు రోజుల పాటు నిర్వహించనున్నామని, ఈ కార్యక్రమంకి దక్షణాది రాష్ట్రాల నుంచి అధిక సంఖ్యలో యువత పాల్గొననున్నట్టు తెలిపారు. ఈ వేడుకల్లో భాగంగా రూ.10 వేలు, 5 వేలు, 3 వేలు చొప్పున బహుమతులతో బైబిల్ రిఫరెన్స్(ఒక్కరు), బైబిల్ క్విజ్(ముగ్గురు), గ్రూప్ సింగింగ్ (ఐదుగురు) వంటి ఆధ్యాత్మిక పోటీలు నిర్వహించనున్నట్టు చెప్పారు. మతాలకు అతీతంగా సర్వజనుల్ని ఈ మహా సభలకి ప్రేమతో ఆహ్వానిస్తున్నట్టు ఆర్ఎస్ జాన్ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పాస్టర్లు పాల్గొన్నారు.

వైసీపీ అన్నదాత పోరు విజయవంతం

విశాలాంధ్ర - విజయనగరం టౌన్: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పిలుపుమేరకు కూటమి ప్రభుత్వ పాలనలో రాష్ట్రవ్యాప్తంగా ముఖ్యంగా యూరియా కొరత, పండిన పంటలకు తగిన గిట్టుబాటు ధర కల్పించకపోవడం వంటి అంశాలపై నిరసిస్తూ మంగళవారం తలపెట్టిన అన్నదాత పోరు కార్యక్రమం విజయనగరం నియోజకవర్గంలో విజయవంతంగా జరిగింది. జ్యోతిరావు పూలే విగ్రహం నుండి కలెక్టర్ ఆఫీస్ మీదుగా ఆర్డిఓ ఆఫీస్ వరకు విజయనగరం, నెల్లిమర్ల, ఎస్ కోట నియోజకవర్గాల నాయకులతో కలిసి నిరసన ర్యాలీని చేపట్టిన అనంతరం ఆర్డీఓకు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ర్యాలీలో పాల్గొన్న నెల్లిమర్ల మాజీ ఎమ్మెల్యే బొడికొండ అప్పలనాయుడు, ఎస్ కోట మాజీ ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాస్‌లు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వంలో రైతులకు సులభంగా దొరికే యూరియా బస్తా కోసం రైతులు రోజుల తరబడి క్యూలో నిలబడే పరిస్థితి రాష్ట్రంలో నెలకొందని, యూరియా కొరతకు రాష్ట్ర ప్రభుత్వామే బాధ్యత వహించాలని మరోవైపు ఉల్లి, మినుము పంటల ధరలు పతనమై రైతులు ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం మాజీ డిప్యూటీ స్పీకర్ కోలగట్ల మాట్లాడుతూ ఆంధ్రరాష్ట్రంలో ప్రజలు ముఖ్యంగా వ్యవసాయ రంగంపై ఆధారపడి ఉన్నారని అతివృష్టి, అనావృష్టి కాలంలో ఇబ్బంది పడే రైతు ఇప్పుడు కూటమి ప్రభుత్వంలో యూరియా కోసం పడరానీ పాట్లు పడుతున్నారని ఆయన అన్నారు. సీజన్లో పొలం పనులు మానుకొని రోజుల తరబడి తిండి తిప్పలు లేకుండా ఎరువుల కోసం పడిగాపులు కాస్తున్న యూరియా దొరకడం కష్టంగా మారిందని, యూరియా కొరత తీవ్రస్థాయికి చేరుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రమంతా యూరియా కొరతే కాకుండా పండిన పంటల తగిన ధర కల్పించలేక పోవటం, ఉల్లి, మామిడి, నిమ్మ పంటలు దిగుబడి తగ్గి పంటను రోడ్డు పాలు చేసే పరిస్థితి రాష్ట్రంలో నెలకొందని వాపోయారు. రైతన్నకు అండగా వైసిపి ప్రభుత్వం ఉంటుందని, మూడు నియోజకవర్గాల నాయకులు విజయనగరంలో స్థానిక ఆర్డిఓ కార్యాలయం లో వినతి పత్రం ఇవ్వడం జరిగిందని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ సురేష్ బాబు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఆసపు వేణు, ఉప అధ్యక్షులు ఎస్ వి వి రాజేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి సంఘం రెడ్డి బంగారు నాడు, ఎంపీపీ మామిడి అప్పలనాయుడు, మండల అధ్యక్షులు కెల్ల త్రినాధరావు, తో పాటు మూడు నియోజకవర్గాల నాయకులు, కార్యకర్తలు, మహిళలు, రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

డాక్టర్ రెడ్డి సత్యారావు స్మారక గ్రంథాలయంలో గ్రంథ పఠనం

విశాలాంధ్ర - విజయనగరం టౌన్: జిల్లా గ్రంథాలయ సేవా సంఘం ఆధ్వర్యంలో డాక్టర్ రెడ్డి సత్యారావు స్మారక గ్రంథాలయంలో గ్రంథ పఠనం చేపట్టడం జరిగింది. గ్రంథపఠనం విజ్ఞానదాయకం అని, ప్రతి ఒక్కరూ గ్రంథ పఠనం ద్వారా ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చునని సామాజిక కార్యకర్త మేకా అనంతలక్ష్మి అన్నారు. గ్రంథ పఠనం ద్వారా విద్యార్థులలో, యువతలో సృజనాత్మక శక్తి పెరుగుతుందన్నారు. ఈ సందర్భంగా కళాశాలలో ఉన్న విద్యార్థిని విద్యార్థుల చేత స్వాతంత్ర సమరయోధులు, సంఘసంస్కర్తలు వారి జీవిత చరిత్ర పుస్తకాలను చదివించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సేవా సంఘం వ్యవస్థాపకులు అబ్దుల్ రవూఫ్, పట్టణ శాఖ కన్వీనర్ త్యాడ ప్రసాద్ పట్నాయక్, కళాశాల కరస్పాండెంట్ వీరాస్వామి పాల్గొన్నారు.

వెల్దాంలో ఉచిత పశువైద్య శిబిరం

విశాలాంధ్ర - వేపాడ: మండలంలోని వీలుపర్తి పంచాయతీ వెల్దాం గ్రామంలో మంగళవారం ఉచిత పశు ఆరోగ్య, గర్భకోశ వ్యాధుల చికిత్సా శిబిరం నిర్వహించినట్టు మండల పశువైద్యాధికారిణి డాక్టర్ కే.గాయత్రి తెలిపారు. ఈ శిబిరంలో 25 పశువులకు వైద్య పరీక్షలు చేసి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రైతులకు పశువులు ఈనిన వెంటనే తీసుకోవలసిన జాగ్రత్తలు, ముర్రు పాలును పుట్టిన వెంటనే దూడలకు పట్టించడం వలన కలిగే లాభాలు, వర్షాకాలంలో పశువులు జీవాల సంరక్షణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు. ఈ కార్యక్రమంలో వేపాడ పశువైద్య సిబ్బంది, పశుసంవర్ధక సహాయకులు పాల్గొన్నారు.

కెఎస్ఆర్ పురంలో డీఎల్‌పీఓ పర్యటన

విశాలాంధ్ర - గజపతినగరం: మండలంలోని కెఎస్ఆర్ పురంలో డిఎల్‌పిఓ కిరణ్ కుమార్ మంగళవారం ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. గ్రామంలోని శానిటేషన్ నిర్వహణపై ఆరా తీశారు. పారిశుధ్యం అధ్వానంగా ఉన్న ప్రాంతాలను పరిశీలించి తక్షణమే చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఇలా ఉంటే ప్రజలు అనారోగ్యాలకు గురవుతారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ఎంపీడీవో సిహెచ్ సుగుణాకర్‌రావు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

పీహెచ్‌సీలో గర్భిణులకు భోజనం ఏర్పాటు

విశాలాంధ్ర - డెంకాడ: స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భిణిలకు సాయిరాం సేవా సమితి ఆధ్వర్యంలో మంగళవారం ప్రత్యేక భోజన విందు ఏర్పాటు చేశారు. సమితి సభ్యులు స్వయంగా భోజనం వడ్డించారు. గర్భధారణ సమయంలో పోషకాహారం తీసుకోవడం ద్వారా తల్లి, శిశువు ఆరోగ్యానికి ఎంత ముఖ్యమో వైద్యులు వివరించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఎరువులు కొరత లేదనే విషయాన్ని రైతులకు చేరవేయాలి

విశాలాంధ్ర - మెరకముడిదాం: ఎరువులు కొరత లేదనే విషయాన్ని రైతులకు చేరవేయాలని జిల్లా పంచాయతీ అధికారి, మండల ప్రత్యేక అధికారి మల్లిఖార్జునరావు అన్నారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల వ్యవసాయ సహాయకులు, గ్రామ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లిఖార్జునరావు మాట్లాడుతూ ఎరువులు ఉపయోగించే విధానంపై రైతులకు అవగాహన కల్పించాలన్నారు. ఈ సమావేశంలో మండల వ్యవసాయ అధికారి శ్రావణి తేజ, ఇన్‌చార్జి ఎంపీడీఓ సుధాకర్ పట్నాయక్, విస్తరణ అధికారి చందక శ్రీరాములు, తదితరులు పాల్గొన్నారు.

డ్రోన్ ద్వారా జీవామృతం, కషాయాల పిచికారీ

విశాలాంధ్ర - వేపాడ: ప్రకృతి వ్యవసాయాన్ని మరింత సులభతరం చేస్తూ మండలంలోని సోంపురం గ్రామంలో డ్రోన్ సాంకేతికతతో జీవామృతం, కషాయాలను రైతులు తమ పొలాలలో పిచికారీ చేశారు. సోంపురం గ్రామ రైతులు చింతల అవతారం, చింతల గోవిందా, అప్పారావు పొలాలలో డ్రోన్ ద్వారా పిచికారి చేశారు. అలాగే డ్రోన్ ద్వారా కేవలం 15 నిమిషాల్లోనే ఒక ఎకరానికి పిచికారీ చేయడం సాధ్యమైందని రైతులు తెలిపారు. ప్రతి గ్రామంలో ప్రకృతి వ్యవసాయ కాంపాక్ట్ బ్లాకుల్లో ఒకేసారి జీవామృతం, కషాయాలు డ్రోన్ ద్వారా పిచికారీ చేయాలనే ప్రణాళిక రూపొందించామని మాస్టర్ ట్రైనర్ సన్యాసమ్మ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది రాము, వెంకట్రావు, సత్యవేణి, హరీష్, మహేష్, రైతులు, మహిళలు పాల్గొన్నారు.

బొబ్బిలి అన్నదాత పోరుకు వైసీపీ శ్రేణులు

విశాలాంధ్ర - గజపతినగరం: బొబ్బిలిలో తలపెట్టిన అన్నదాత పోరు నిరసనకు గజపతినగరం నియోజకవర్గం నుండి వైసీపీ నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున పార్టీ కార్యాలయం నుండి బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బూడి వెంకట్రావు, జడ్పిటిసి గార తౌడు, నాయకులు బెల్లాన త్రినాధ రావు, కరణం ఆదినారాయణ, గేదెల ఈశ్వరరావు, కర్రి రామునాయుడు, ఆల్తి రామనాయుడు తదితరులు వెళ్లారు.

బాల్యవివాహాలు నిర్మూలనపై అవగాహన

విశాలాంధ్ర - తెర్లాం: మండల పరిషత్ సమావేశ భవనంలో అంగన్వాడి సూపర్వైజర్లు ఆధ్వర్యంలో బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఇన్చార్జి ఎంపీడీవో డివి రమణ, హెచ్‌డిటి జి.సత్యనారాయణ, స్థానిక ఎస్సై జి.సాగర్ బాబు, ఎంఈఓ-2 ఆర్.పాపారావు, ఈవోపిఆర్‌డి నీలిమ, వెలుగు ఏపిఎం కే.ఉమామహేశ్వరరావు హాజరయ్యారు.

ఈ సందర్భంగా ఎస్సై జి.సాగర్ బాబు మాట్లాడుతూ ఫోక్సో కేసు యొక్క విధి విధానాలపై అవగాహన కల్పించాలని, చట్టాలను గౌరవించడం, బాల్య వివాహాల వలన వచ్చే నష్టాలను విపులంగా ఉదాహరణలతో సహా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్డీ నీలిమ, ఈవో రవి కుమార్, జిల్లా బాల సంరక్షణ యూనిట్ అధికారి సరస్వతి, మహిళ పోలీసులు, అంగన్వాడి సూపర్వైజర్లు ఈశ్వరమ్మ, అపర్ణ పాల్గొన్నారు.

సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో గర్భిణులకు అన్నదానం

విశాలాంధ్ర -మెంటాడ: మెంటాడ మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భిణీలకు అన్నదానం కార్యక్రమాన్ని శ్రీ సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించారు. సమాజ సేవలో భాగంగా ప్రతి నెల ఎనిమిది, తొమ్మిది తేదీలలో ఈ సేవా కార్యక్రమాన్ని నిరంతరంగా కొనసాగిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా సమితి ప్రతినిధులు మాట్లాడుతూ గర్భిణీల ఆరోగ్యం బాగుంటేనే శిశువులు ఆరోగ్యవంతంగా పుడతారని, అందుకు పౌష్టికాహారం ఎంత ముఖ్యమో గుర్తుచేశారు ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్లు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం

ఇంటింటికి చెత్త సేకరణ.ఎంపిడిఓ

విశాలాంధ్ర-వంగర: పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉండదని ఎంపిడిఓ రఘునాథా చారి,ఈఓ పీఆర్ కెల్ల రామారావు అన్నారు. మంగళవారం మండలంలో తల గాం,ఎం .సీతారాంపురం గ్రామాల్లోవ్ లో ఎంపిడిఓ,ఈ ఓ పి ఆర్ డి ఇరువురు ఈ రెండు గ్రామాల్లో చెత్త సేకరణ,మంచి నీటి ట్యాంక్ క్లోరినేషన్ చేయించారు.అనంతరం కాల్వల్లో క్లోరినేషన్ తదితర వాటిపై చెత్త సేకరణ ఆయా గ్రామాల పంచాయతీ సెక్రటరీలు, ప్రజలకు పలు సూచనలు చేశారు. కల్పించారు. చెత్త సేకరణ ఇంటింటికెళ్లి సేకరించి,కాల్వలు మురుగుతో ఉండకుండా చూడాలని వారు వివరించారు.ప్రజలు చెత్తను ఎక్కడ పడితే అక్కడ వదల కుండా కొన్ని ప్రదేశాల్లో వేయాలని అలా అయితే దోమలు బాధ ఉండదని,అలా అయిన్ నాడు వ్యాధుల బారిన పడకుండా అనారోగ్య సమస్యలకు దూరంగా ఆరోగ్యం గా ఉంటారని వారు పేర్కొన్నారు.గ్రామాల్లోప్రతి ఒక్కరూ పరిసరాలు పరి శు భ్రంగాఉంచుకొనేవిధంగా చూసుకో వాలని కోరారు. ఈ గ్రామాల్లో వీరి తోపాటు చెత్త సేకరణ కార్మికులు,పి ఎస్ లు ఉన్నారు.

ఐటి పార్కులకై భూములను గుర్తించాలి

కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్

విశాలాంధ్ర-విజయనగరం: జిల్లాలో ఐటి పార్కులను ఏర్పాటు చేసేందుకు అవసరమైన భూములను గుర్తించాలని కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆదేశించారు. రెవెన్యూ అధికారులతో తమ ఛాంబర్లో మంగళవారం సమావేశాన్ని నిర్వహించారు. రాజాపులోవ నుంచి భోగాపురం విమానాశ్రయం వరకు జాతీయ రహదారికి ఇరువైపులా 15 కిలోమీటర్ల పరిధిలో స్థలాలను గుర్తించాలని సూచించారు. ఒక్కో బ్లాకు కనీసం వంద ఎకరాలు ఉండేలా చూడాలన్నారు. ఇలా సుమారు 5000 ఎకరాలను గుర్తించాల్సి ఉందన్నారు. ప్రభుత్వ భూములకు ప్రాధాన్యత ఇవ్వాలని, లేని పక్షంలో ప్రయివేటు భూములను గుర్తించాలని సూచించారు. ఈ భూములకు జాతీయ రహదారి నుంచి అప్రోచ్ రోడ్డు ఉండేలా చూడాలని చెప్పారు. ఇప్పటికే 754 ఎకరాలను గుర్తించడం జరిగిందని తెలిపారు. భూములను గుర్తించే ప్రక్రియను యుద్ధప్రా తిపదికన నిర్వహించి, బుధవారం నాటికి నివేదికను సిద్ధం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో ఇన్‌ఛార్జి జెసి ఎస్.శ్రీనివాసమూర్తి, కెఆర్ఆర్సి ఎస్‌డిసి మురళి, సర్వే ఎడి రమణమూర్తి, తాహసీల్దారులు, సర్వేయర్లు పాల్గొన్నారు.

రాజాంలో లీగల్ మెట్రాలజీ అధికారుల దాడులు

విశాలాంధ్ర-రాజాం : రాజాం పట్టణంలో మంగళవారం విజయనగరం డిప్యూటీ కంట్రోలర్ లీగల్ మెట్రాలజీ ఆదేశాల మేరకు శ్రీకాకుళం లీగల్ మెట్రాలజీ ఇన్స్పెక్టర్ బలరాం కృష్ణ, బొబ్బిలి లీగల్ మెట్రాలజీ ఇన్స్పెక్టర్ ఉమా సుందరి సంయుక్తంగా పండ్ల దుకాణాలు, వ్యాపార సంస్థలపై దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో సుమారు 300-400 గ్రాములు తూకంలో తేడాలు గుర్తించినట్లు, సుమారు 30 మందిపై కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. వ్యాపారస్తులు తూకంలో అక్రమాలకు పాల్పడిన ఎమ్మార్పీ ధరలు కంటే అధిక ధరలకు విక్రయించిన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని లీగల్ మెట్రాలజీ ఇన్స్పెక్టర్ ఇనస్పెక్టర్ బలరాం కృష్ణ తెలిపారు.

నగరంలో నీటి పన్ను వసూళ్ళను ముమ్మరం చేయాలి

విశాలాంధ్ర-విజయనగరం :నగరంలో నీటి పన్ను వసూళ్ళను ముమ్మరం చేయాలని ఎమినిటీస్, అడ్మిన్ కార్యదర్శులకు,ఫిట్టర్లకు విజయనగరం నగర పాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య ఆదేశించారు. ఈ మేరకు మంగళవారం కార్యాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. ముందుగా సచివాలయాల వారీగా చేపట్టిన నీటి చార్జీల వసూళ్ళపై సమీక్షించారు. లక్ష్యాలు కన్నా దిగువ స్థాయిలో వసూలు చేసిన కార్యదర్శులను మందలించారు.నీటి చార్జీలు వసూలు శతశాతం జరిగే విధంగా కృషి చేయాలని చెప్పారు. తాగునీటి పంపిణీ, వీధి దీపాల నిర్వహణ, అభివృద్ధి పనులు చేపట్టడం ప్రాధాన్యతాంశాలని తెలిపారు. అదే రీతిన చార్జీల వసూళ్ళను కూడా చేపట్టడం అత్యంత ఆవశ్యకమని అన్నారు. దీర్ఘకాలంగా నీటి చార్జీలు చెల్లించని కులాయి కనెక్షన్లనం తక్షణమే తొలగించి వేయాలని ఆదేశించారు. నీటి చార్జీలు వసూళ్ళలో నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. నీటి వృధాను అరికట్టే బాధ్యతను కూడా స్వీకరించాలన్నారు. అనంతరం రెవెన్యూ వసూళ్ళపై సమీక్షించారు. ఈ కార్యక్రమంలో సహాయ కమిషనర్ కిల్లాన అప్పలరాజు, రెవెన్యూ అధికారి శ్రీనివాసరావు, డిఈ నరసింహారెడ్డి, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు పాల్గొన్నారు..

కొత్త ఈ.పి.ఓ.ఎస్ యంత్రాల పంపిణీ

విశాలాంధ్ర-పూసపాటిరేగ: ప్రభుత్వ ఆదేశాల మేరకు పూసపాటిరేగ, భోగాపురం మండలాల్లోని 79 మంది రేషన్ డీలర్లకు సోమవారం కొత్త ఈ.పి.ఓ.ఎస్ యంత్రాలు పంపిణీ చేశారు. ఈ యంత్రాల ద్వారా లబ్ధిదారులు స్మార్ట్ రైస్ కార్డులోని క్యూ ఆర్ సంకేతాన్ని స్కాన్ చేసి రేషన్ పొందే సౌకర్యం కల్పించబడింది.కొత్త ఈ.పి.ఓ.ఎస్ యంత్రాల రాకతో రేషన్ పంపిణీ మరింత పారదర్శకంగా, సులభతరంగా జరగనుందని సి ఎస్ డి టి మురళీకృష్ణ తెలిపారు.

యూరియాకై వైకాపా రైతుపోరు లో రాజాం వైకాపా నాయకులు

విశాలాంధ్ర.రాజాం : వైకాపా చేపట్టిన రైతుపోరు కార్యక్రమానికి విశేషమైన స్పందన వచ్చింది. చీపురుపల్లి డివిజన్ పరిధిలోని అన్ని మండలాల నుంచి వైకాపా శ్రేణులు పెద్దఎత్తున చీపురుపల్లి తరలివచ్చారు. జడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పార్టీ నాయకులు పాల్గొన్నారు.రాజాం ను డా. రాజేష్ ఆధ్వర్యంలో హాజరైన నాయకులు యూరియా కొరత ను నిరసిస్తూ, చీపురుపల్లి లో జరిగిన రైతు పోరు కార్యక్రమానికి రాజాం నియోజకవర్గం ఇన్చార్జ్ డా. తలే రాజేష్ ఆధ్వర్యంలో రాజాం రేగిడి, వంగర, సంతకవిటి మండలాల వైకాపా నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో రాజాం నియోజకవర్గం పరిశీలకులు కే.వి.సూర్యనారాయణ రాజు(పులి రాజు), పార్లమెంటు పరిశీలకులు కిల్లి రామ్మోహన్ రావు జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు టంకాల అచ్చెన్నాయుడు జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ సిరిపురపు జగన్మోహన్ రావు రాజాం నియోజకవర్గం నాయకులు లావేటి రాజగోపాల నాయుడు, బండి నర్సింహులు, యాలాల వెంకటేష్ పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

విశాలాంధ్ర-కోటవురట్ల: రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం పని చేస్తుందని తహసిల్దార్ తిరుమలబాబు అన్నారు. మంగళవారం ఆయన రాజుపేట,కైలాసపట్నం గ్రామాల్లో రైతులతో సమావేశమై వారి సమస్యలపై చర్చించారు. ఖరీఫ్ సీజన్ లో రైతులకు అవసరమైన యూరియాని అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. రైతులు పండించే పంటకి కావలసిన యూరియానే వాడాలని మోతాదు మించవద్దన్నారు. యూరియా లభ్యత కొరకు రైతులు ఆందోళన చెందవలసిన అవసరం లేదన్నారు. వరి పంట పండించే ప్రతి రైతుకి యూరియా అందిస్తామన్నారు.రాజుపేట, కైలాసపట్నానికి ఒకటే రైతు సేవ కేంద్రం ఉన్నందువల్ల కైలాసపట్నం రైతులకు సరిపడ యూరియా అందడం లేదని తహసిల్దార్ వద్ద రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.కైలాసపట్నం గ్రామంలో వరి పంట అధికంగా పండిస్తున్నందున రైతులందరికీ యూరియా పిండి అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. వ్యవసాయ శాఖ అధికారిని సరోజినీతో మాట్లాడి కైలాసపట్నం గ్రామంలో వరి పండించే రైతులందరికీ యూరియా అందేలా చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కైలాసపట్నం పంచాయతీ కార్యదర్శి విజయలక్ష్మి, వీఆర్వో రామకృష్ణ, మహిళా పోలీస్ లలిత, సచివాలయం ఇంజనీరింగ్ అసిస్టెంట్ కిరణ్, రాజుపేట విఆర్ఓ భవాని ప్రసాద్, కైలాసపట్నం గ్రామ తెదేపా అధ్యక్షులు భీముని మాణిక్యాలరావు, అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

ప్రజాకంటక పాలన సాగిస్తోన్న కూటమి ప్రభుత్వం

జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు

విశాలాంధ్ర-చీపురుపల్లి : రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం కళ్ళులేని కబోదు పాలన సాగిస్తుందని విజయనగరం జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు అన్నారు.. అన్నదాత పోరు కార్యక్రమంలో భాగంగా ఎరువుల పంపిణీ పై రాష్ట్ర ప్రభుత్వం ప్రదర్శిస్తున్న నిర్లక్ష్య వైఖరికి నిరసనగా మంగళవారం నాడు చీపురుపల్లి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ ఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టారు. నిరసన కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని లావేరు రోడ్డు చివర్లలో గల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి వైసీపీ శ్రేణులు రైతులు సంయుక్తంగా నిరసన ర్యాలీని చేపట్టారు.. ప్రస్తుత సీజనకు అవసరమైన ఎరువులను సకాలంలో రాష్ట్ర ప్రభుత్వం అందజేయక పోవడం వల్ల తీవ్ర నష్టాలకు రైతులు గురవుతున్నారు అంటూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం పిలుపుమేరకు చేపట్టిన ఈ కార్యక్రమాన్ని అధికార పార్టీ పిలుపుమేరకు డిఎస్పి రాఘవులు సారాధ్యంలో పోలీస్ బలగాలు భారీగా మోహరించి వైసీపీ శ్రేణులను అడ్డుకోవడానికి ప్రయత్నించారు. ఈ సందర్భంగా నిరసన కార్యక్రమంలో ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. పోలీస్ బలగాలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంతో పాటు స్థానిక మూడు రోడ్ల కూడలి వంశీ విష్ణు సినిమాహాల సమీపంలో కూడా వైసీపీ శ్రేణులు అడ్డుకోవడం ప్రయత్నించినప్పటికీ వైసీపీ శ్రేణులు రైతులు దీటుగా పోలీసులు ఎదుర్కొనడంతో పట్టణంలో ఉద్రిక్త పరిస్థితి నెలకొంది . ఈ నేపథ్యంలో చీపురుపల్లి ఆర్డీవో కార్యాలయానికి వైసీపీ శ్రేణులు తరలి వెళ్లి వినతి పత్రాన్ని అందజేశారు . అనంతరం జిల్లా పరిష చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్నికలకు ముందు రైతులకు ఇచ్చిన హామీలను కూట మి ప్రభుత్వం పూర్తిగా అనగదొక్కిం దన్నారు. వైయస్ జగన్మో హన్ రెడ్డి పాలనలో రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు అవసరమైన ఎరువులు సకాలంలో అందుబాటులో ఉండేవి అన్నారు. ప్రస్తుతం రైతు భరోసా కేంద్రాలు అధికార పార్టీ నాయకులకు నివాసాలుగా మారాయని ఆయన ఎద్దేవా చేశారు.

కూటమి ప్రభుత్వ పాలనలో రైతులకు ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి నెరవేర్చక పోగా ఎరువుల కోసం రైతులు రోడ్డు ఎక్కుతుంటే సంబంధిత మంత్రి సైతం అవహేళన చేస్తూ మాట్లాడడం రైతుల మనోభావాలను దెబ్బతీస్తుంది అన్నారు. బఫే భోజనాలకు నిలబడుతున్నట్లు రైతులు ఎరువులు కోసం నిలబడుతున్నారు అంటూ సంబంధిత మంత్రి వ్యాఖ్యానించడం సబబు కాదని ఆయన ఖండించారు. రైతే దేశానికి వెన్నెముకంటూ ఎన్నికలకు ముందు చేసిన వాగ్దానాలను పూర్తిగా మరిచిపోయిన కూటమి పాలకులకు రైతులే త్వరలో తగిన శాస్తి చేస్తూ బుద్ధి చెప్తారు అన్నారు. ఎరువుల వాడకం వలన వ్యాధులు ప్రబులుతాయి అంటూ ప్రస్తుత కూటమి పాలకులు ప్రకటనలు చేయడం హాస్యస్పదమన్నారు. ఎరువులు వస్తున్నాయం అంటూ కల్లబొల్లి కబుర్లు చెప్పి రైతులను మోసం చేస్తున్నానని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. సూపర్ సిక్స్ పథకాల పేరుతో ప్రజలను మభ్యపెట్టి అధికారంలో చేపట్టిన కూటమి పాలకులకు ప్రజలు త్వరలోనే బుద్ధి చెప్తారని ఆయన అన్నారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి పాలనలో రైతులకు అందుబాటులో అనేక రకమైన సేవలను అందజేసి రైతుల అభివృద్ధి కొరకు కృషి జరిపామన్నారు. ప్రస్తుతం అధికార పార్టీ నాయకులు అండదండలతో రైతులకు చేరవలసిన యూరియాలను బ్లాక్ మార్కెట్లో అమ్ముకుంటూ రైతులకు అన్యాయం చేస్తున్నారని ఈ సందర్భంగా ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. రైతుల పక్షాన వారికి న్యాయం జరిగే వరకూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రైతు తరఫున పోరాటం చేయడానికి సిద్ధంగా ఉందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు.. అంతకుముందు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నిరసన కార్యక్రమంలో భాగంగా పోలీస్ శ్రేణులు పైకాప నాయకులను రైతులను అడ్డుకోవడానికి ప్రయత్నించగా ఇరువర్గాల మధ్య భారీ ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇప్పిలి అనంతం, వల్లి రెడ్డి శ్రీనివాస నాయుడు, మీసాల వరహాల నాయుడు, బెల్లాన వంశీ, చీపురుపల్లి గరివిడి గుర్ల మేరకముడుదాం రాజాం తదితర ప్రాంతాల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య శ్రేణులు కార్యకర్తలు రైతులు తదితరులు పాల్గొన్నారు...

శ్మశాన వాటిక సమస్యను పరిష్కరించాలంటూ

జోడుమెరక గ్రామస్తుల వినతి

విశాలాంధ్ర-కొత్తవలస: అప్పన్న దొరపాలెం గ్రామ పంచాయతీ పరిధిలో ఇటీవల చోసుకున్న రెండుగ్రామాల స్మశాన వాటిక సమస్యను పరిష్కరించాలని జోడుమెరక గ్రామస్తులు సహా పంచాయతీ సర్పంచ్ జోడు రాములమ్మ మంగళవారం తహసీల్దార్ పి.అప్పలరాజును మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. 20ఏళ్ళగా తమ్మన్నమెరక గ్రామంలో గల స్మశానంలోనే రెండుగ్రామాల వారు దహన సంస్కరణ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారని తహసీల్దార్ కు విన్నవించారు. ఇటీవల జోడి మరక గ్రామానికి చెందిన ఓ వ్యక్తి మరణించడంతో దవహన సంస్కారాలు నిమిత్తం తమన మరొక తీసుకెళుతున్న నేపథ్యంలో ఆ గ్రామ ప్రజలు అడ్డుకోవడాన్ని తప్పుబడుతూ అధికారుల వద్ద మొరపెట్టుకున్నారు. పోలీసుల చొరవతో ఆ రోజుకి సమస్య పరిష్కారమైనప్పటికీ మళ్లీ వారు అడ్డుకుంటున్నారని ఆ సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని తాసిల్దారును ఈ సందర్భంగా కోరారు. తమ గ్రామానికి మరోచోట స్మశాన వాటిక కేటాయించాలని, అంతవరకు తమన మరక స్మశాన వాటికలోనే రియల్ జరుపుకునే అవకాశం కల్పించాలని కోరారు. ఇందుకు తాసిల్దార్ పై అప్పలరాజు స్పందిస్తూ రెండు గ్రామాల్లోను వివాదాలకు తావు లేకుండా స్మశాన వాటిక సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

వైసీపీ నాయకులు హౌస్ అరెస్ట్

విశాలాంధ్ర -పాయకరావుపేట : ఎరువుల బ్లాక్ మార్కెట్ పై వైసీపీ నాయకులు చేపట్టిన పోరు బాట కార్యక్రమానికి వెళ్తున్న వైసీపీ నాయకులను పోలీసులు హౌస్ అరెస్టు చేశారు. వైసీపీ రాష్ట్ర కార్యదర్శి చిక్కాల రామారావును మండలంలోని పెంటకోట గ్రామంలో, వైసిపి జిల్లా అధికార ప్రతినిధి దగ్గుపల్లి సాయిబాబాను, పార్టీ మాజీ మండల అధ్యక్షులు ధనిశెట్టి బాబురావును పాయకరావుపేటలో హౌస్ అరెస్టు చేశారు. అలాగే ఎస్. రాయవరం మండలం, దార్లపూడిలో వైసీపీ నాయకులు పోలిశెట్టి పెద ఈశ్వరరావును, అడ్డరోడ్డులో అద్దేపల్లి నూకినాయుడు లను పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. నక్కపల్లి మండలంలో వైసీపీ మండల అధ్యక్షుడు సీరం నరసింహమూర్తిని సారిపల్లివారిపాలెంలో, వైసీపీ నాయకులు, మాజీ కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణను, వైస్ ఎంపీపీ వీసం నానాజీని నక్కపల్లిలో పోలీసులు హౌస్ చేశారు.

స్వయం ఉపాధి వ్యాపారాభివృద్ధికి సోపానం

విశాలాంధ్ర -విజయనగరం ఫోర్ట్: విజయనగరం క్షత్రియ పరిషత్ ఆధ్వర్యంలో లఘు ఉద్యోగ భారతి, విజయనగరం నిర్వహించిన "స్వయం ఉపాధి, చిన్న వ్యాపార అవకాశాలు మరియు అభివృద్ధికి మార్గదర్శి కార్యక్రమం"లో పాల్గొన్న శాసనసభ్యురాలు పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ కార్యక్రమం ద్వారా విజయనగరం జిల్లాలో వ్యాపార వృద్ధిని కలిగించడంపై కూటమి ప్రభుత్వం దృష్టి సారించిందని, ఈ కార్యక్రమంలో వ్యాపార అవకాశాలపై అవగాహన పెంపుతో పాటు యువతలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించి వారిని పారిశ్రామిక వేత్తలుగా తయారు చేయడం కార్యక్రమం యొక్క ప్రధాన ఉద్దేశ్యం అని తెలిపారు.

ఎమ్మెల్యే చేతుల సిఎంఆర్ఎఫ్ ఆర్థిక సాయం

విశాలాంధ్ర-పూసపాటిరేగ : నెల్లిమర్ల నియోజకవర్గానికి చెందిన ఇద్దరు లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా ?2,46,244 ఆర్థిక సహాయం మంజూరైంది. ముంజేరు పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే లోకం నాగమాధవి లబ్ధిదారులకు నిధులు అందజేశారు.జొన్నాడ గ్రామానికి చెందిన అట్టాడ ఈశ్వరమ్మకు ?1,15,600, పూసపాటిరేగ మండలం కొల్లాయివలస గ్రామానికి చెందిన చెట్ల బంగారమ్మకు ?1,30,644 అందించారు.ఈ కార్యక్రమంలో జలపారి అప్పడుదొర (శివ), వందనాల అప్పలరాజు, కొంగరాపు శ్రీనివాసరావు, గుమ్మడి పైడిరాజు, పతివాడ శ్రీను, దిండి రామారావు, అట్టాడ ప్రమీల, బలస శివ తదితరులు పాల్గొన్నారు.

. యలమంచిలిలో వికసించిన బ్రహ్మకమలాలు

విశాలాంధ్ర-యలమంచిలి : పట్టణంలో ఒక రిటైర్డ్ ఉద్యోగి ఇంట బ్రహ్మకమలాలు వికసించింది. రాంనగర్ వీధిలో నివాసం ఉంటున్న రిటైర్డ్ డిప్యూటీ రిజిస్టర్ కోపరేటివ్ సొసైటీ చంద్రమౌళి సోమేశ్వరరావు తన ఇంట్లో ఈ మొక్కను పెంచుతున్నారు. సోమవారం రాత్రి ఈ మొక్కకు ఒకేసారి పుష్పం పూయడంతో ఆ కుటుంబంలో ఆనందానికి అవధులు లేవు, ఇది తెలుసుకున్న పరిసరాలవారు ఆసక్తిగా తిలకించారు.

19

పిఆర్సి,డిఏ ఎరియర్స్ తక్షణమే విడుదల చేయాలి

రాష్ట్ర పీఆర్టీయూ అసోసియేట్ అధ్యక్షుడు ఆల్తి

విశాలాంధ్ర- మెరకము డిదాం : రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయులకు ఇవ్వ వలసిన ఆర్థికపరమైన అంశాలు

అయినటువంటి పి అర్ సి, డి.ఎ ఏరియర్స్ తక్షణమే విడుదల చేయాల ని, వివిధ యాప్ల అసెస్మెంట్ బుక్లెట్స్ భారం తగ్గించి ఉపాధ్యాయుల విద్యార్థులకు బోధన కల్పించే విధంగా అవకాశం కల్పించాలని రాష్ట్ర పీఆర్టీయూ అసోసియేట్ అధ్యక్షుడు ఆల్తి రాంబాబు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం గరుగుబిల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉపాధ్యాయుల పాత బకాయిలు అయినటువంటి పి అర్ సి డి ఎ ఎరియర్స్ విడుదల చేయాలని, ఉపాధ్యాయులకు పని ఒత్తిడి తగ్గించాలని, సరెండర్ లీవ్స్ నగదు రూపంలో ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. యాప్ లతో, అసెస్మెంట్ బుక్ లతో విలువైన కాలం వృధా అవుతుందని, ఉపాధ్యాయులు బోధనకు దూరం అవడంతో విద్యా ప్రమాణాలు కుంటిపడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పై విషయాలు రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించి ఉపాధ్యాయులకు రావలసిన ఆర్థికపరమైన లావాదేవీలు తోపాటు విద్యార్థులకు బోధించే అవకాశాన్ని కల్పించాల్సిందిగా అభ్యర్థించారు. ఈ సందర్భనలో ఆయనతోపాటు ఉపాధ్యాయులు ఎన్ రామారావు, వై శ్రీనివాసరావు, బి. కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు..

సదరు పనులపై ప్రతిపాదన కు నిర్ణయం

విశాలాంధ్ర -మునగపాక :మండలం నాగులాపల్లి ప్రాథమిక సహకార సంఘం 35 లక్షల రూపాయలతో తోటాడ గ్రామంలో నిర్మించిన బహుళ ప్రయోజనకర గోదామును రైతులకు అందుబాటులో తెచ్చుటకు యలమంచిలి నియోజకవర్గ శాసనసభ్యులు సుందరపు విజయ్ కుమార్ ప్రోత్సాహంతో ఖాళీ స్థలం చదును ప్రహరీ గోడ బోరు కరెంటు ఏర్పాటు చేసి రైతులకు అన్ని విధాల ఉపయోగపడేటట్లు ప్రతిపాదన చేయ నిమిత్తమై మంగళవారం నాగులపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నూతన చైర్ పర్సన్ ఎల్లపు వెంకట భాస్కరరావు,కొంతం సత్య పార్వతి జగదీశ్వరరావు,సుందరపు శ్రీనివాసరావు,సంఘ సీఈవో మళ్ల స్వామి సదరు గెడ్డంగి సందర్శించి సంఘం యొక్క మహాజనసభ సమావేశంలో ప్రవేశపెట్టి సదరు పనులపై ప్రతిపాదన తయారు చేయుటకు నిర్ణయించినట్లు యల్లపు వెంకట భాస్కర్ తెలియజేశారు.

31